Surya Pg-23 (05-03-09)

# డిజిటల్ టెక్నాలజీతో నాణ్యమైన ప్రసారాలు

నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్: డిజిటల్ టెక్నాలజీ ద్వారా సెటప్ బాక్స్‌తో డివిడి క్వాలిటీతో ప్రసారాలు అందించనున్నట్లు ఎసిఎన్ 'సి' మేనేజింగ్ డైరెక్టర్ సుందరరాజు అన్నారు. నూతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన ఎసిఎన్ కేబుల్ ప్రైవేట్ లిమిటెడ్, యాడ్స్ టెలివిజన్ కార్యాలయాన్ని ఆదివారం నగరంలోని సండే మార్కెట్ వద్ద నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కేబుల్ టివి రంగంలో డిజిటల్ టెక్నాలజీ వ్యవస్థ జిల్లాలోని ఎసిఎన్‌సి, యాక్ట్ టెలివిజన్‌లకు మాత్రమే ఉందన్నారు. తమ ప్రసారాలను అతి త్వరలో జిల్లా అంతటా విస్తరింపచేస్తామని తెలిపారు. డిజిటల్ కంట్రోల్ రూమ్, కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె.రాంగోపాల్, ఎస్‌పి బి. మల్లారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా కేబుల్ ప్రసారాలకు డిజిటల్ టెక్నాలజీ ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ డైరెక్టర్ పూండ్ల శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా జిల్లా ప్రజలకు నాణ్యమైన కేబుల్ టివి ప్రసారాలను అందిస్తూ ప్రేక్షకుల మన్ననలు అందుకుంటున్న ఏసియన్ కేబుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నేడు రాష్ట్రంలో కేబుల్ టివి రంగంలో ఎక్కడా లేనివిధంగా విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. యాక్ట్ టెలివిజన్ పేరుతో ఎసియన్ సి ఇకపై జిల్లా ప్రజలకు అత్యంత ఆధునిక టెక్నాలజీతో డిజిటల్ ప్రసారాలను అందించగలదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బివి, సుబ్బారావు, నగర పాలక సంస్థ కమిషనర్ టిఎస్ఆర్. ఆంజనేయులు, పలువురు కేబుల్ ఆపరేటర్లు, నగర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే వివేకానందరెడ్డి కార్యాలయాన్ని సందర్శించి డిజిటల్ ఎక్విప్‌మెంట్‌ను సందర్శించారు. కార్యాలయాన్ని సందర్శించిన వారిలో సిపిఐ నాయకులు పముజుల దశరథరామయ్య, సిపిఎం. నాయకులు టిపి.భానురాజు, పులిమి శ్రీధర్, వి.రామరాజు, టిడిపి నాయకులు టి. రమేష్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పిఆర్‌పి నాయకులు శ్రీధర్ కృష్ణారెడ్డి, యువరాజ్యం జిల్లా అధ్యక్షులు బట్టేపాటి తదితరులున్నారు.